మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :150 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 27-10-2024 పేజీలు :4 వెల : 2రూ

## మేఘా సంస్థకు మరో అరుదైన అవకాశం..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో మరో ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి ముందుకు వచ్చింది మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (%వీజు×ూ%). మొత్తం యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి 200 కోట్ల సాయం ప్రకటించింది. వీటితో యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను స్వీకరించింది.తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకువచ్చేలా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా హైదరాబాద్ శివారులో ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులు ఉండేలా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మించాలని సంకల్పించారు. ఇటీవల రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ బోర్డుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 100కోట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అలాగే యూనివర్శిటీ పూర్తిస్థాయి నిర్వహణకు కార్పస్‌ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రప్రభుత్వానికి అండగా ఉండేందుకు మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా యూనివర్సిటీ భవన నిర్మాణ బాధ్యతలను మేఘా ఇంజనీరింగ్ సంస్థ స్వీకరిస్తున్నట్లు ప్రకటించింది. శనివారం(అక్టోబర్ 26) సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో మేఘా సంస్థ ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలోని కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపులు జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు అంగీకరించింది. ఈమేరకు సర్కార్ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని మేఘా సంస్థ ప్రకటించింది.

## సన్న వడ్లకు రూ. 500 బోనస్.



నమస్తే హైదరాబాద్ : రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. మరో రెండు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ఇవాళ్టి కేబినెట్ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై కేబినెట్ చర్చించింది. ఇప్పటి వరకు వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. ముఖ్యంగా ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమికేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కామారెడ్డి జిల్లాలోని మద్నూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసింది. ప్రస్తుతం ఉన్న హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంచాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. అలాగే, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన రిపోర్ట్‌పై చర్చించిన కేబినెట్ కొన్ని నిర్ణయాలు తీసుకుంది. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక రెరాలో 54 ఉద్యోగాలు భర్తీ చేయాలని తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమీషన్‌ను ఆదేశించింది. ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్‌గ్రౌండ్స్ భూమి బదలాయించాలని కేబినెట్ నిర్ణయించింది.

## వారిద్దరికీ షాక్




నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. నిందితులుగా ఉన్న %ూ×దీ% మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, మరో నిందితుడు శ్రవణ్‌రావుకు ఊహించని షాకిచ్చింది ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం. ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు పాస్‌పోర్టులను రద్దుచేసింది. దాంతో, అమెరికాలో తలదాచుకున్న వీళ్లిద్దరూ ఇప్పుడు బయటికిరాక తప్పదని భావిస్తున్నారు తెలంగాణ పోలీసులు.ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు పాస్‌పోర్టుల రద్దు అంశాన్ని అమెరికాకు తెలియజేయనున్నారు హైదరాబాద్ పోలీసులు. పాస్‌పోర్టుల రద్దు విషయం అమెరికాకు చేరితే వాళ్లిద్దరినీ బలవంతంగా దేశం నుంచి పంపించే అవకాశం ఉందంటున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు నివేదించారు హైదరాబాద్ పోలీసులు.

మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావుపై ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయ్. ఇప్పుడు రెడ్‌కార్నర్ నోటీస్ ఇచ్చేందుకు ముమ్మర ప్రయత్నిస్తున్నారు. హైదరాబాద్ కాప్స్ పంపిన నివేదికను ఇప్పటికే ఇంటర్ పోల్‌కి పంపింది సీబీఐ. దాంతో, అతి త్వరలోనే పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన వెంటనే వీరద్దరూ అమెరికాకు వెళ్లిపోయిన విషయం తెలిసిందే.

## బిల్డర్లకు హైడ్రా మరో వార్నింగ్.



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్‌లో చెరువులు, నాలాలతో పాటు ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా.. అక్రమార్కుల గుండెల్లో బుల్డోజర్లు దింపుతోంది. చెరువులు, నాలాలతో పాటు ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే మాత్రం.. ఏమాత్రం ఆలోచించకుండా బుల్డోజర్లతో కూల్చేస్తామని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించిన హైడ్రా.. ఇప్పుడు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. హైడ్రా ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రకటన విడుదల చేశారు. సర్కారు లక్ష్యం మేరకే హైడ్రా ముందుకు సాగుతుందని తెలిపారు.

ఈ క్రమంలోనే.. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లకు హైడ్రా మరోసారి హెచ్చరిక జారీ చేసింది. సర్వే నెంబర్లు మార్చి తప్పుడు సమాచారంతో పర్మిషన్లు తీసుకొని భూములు, చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై తప్పకుండా హైడ్రా చర్యలు ఉంటాయని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.

మరోవైపు.. హైడ్రా కూల్చివేతల తర్వాత ఆ వ్యర్థాలను తొలగించే బాధ్యతు సదరు బిల్డర్లదేనని.. లేనిపక్షంలో చర్యలు తప్పవని రంగనాథ్ సూచించారు. ఇప్పటికే ఈ విషయంలో పలువురు బిల్డర్లు, యజమానులకు నోటీసులు కూడా జారీ చేసినట్లు రంగనాథ్ పేర్కొన్నారు. కొంతమంది నిర్మాణ వ్యర్థాలను తొలగిస్తుండగా.. మరికొంత మంది మాత్రం అలసత్వం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు.చెరువుల పునరుజ్జీవనం కోసం హైడ్రా చేస్తున్న ప్రయత్నాలపై.. తప్పుడు ప్రచారం చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చే ప్రయత్నం జరుగుతుందని రంగనాథ్ ఆరోపించారు. ప్రభుత్వ అనుమతులున్న భవనాలను హైడ్రా కూల్చదని రంగనాథ్ పునరుద్ఘాటించారు. అలాగే.. భవన నిర్మాణాల వ్యర్థాల తొలగింపు ప్రక్రియను పూర్తిగా టెండర్ల ద్వారానే పిలిచి అప్పగించామని.. ఎర్రకుంట చెరువు ఎఫ్టీఎల్లోని వ్యర్థాల్లో ఇనుప చువ్వల తరలింపుపై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. నగరంలో ట్రాఫిక్, వరద నీటి సమస్య పరిష్కారానికి సైతం హైడ్రా చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.

మరోవైపు నగరంలోని దాదాపు 100 చెరువుల్లో ఆక్రమణలు తొలగించి.. సుందరీకరణ చేసి పర్యాటక ప్రదేశాలుగా మార్చాలని హైడ్రా నిర్ణయించినట్టు సమాచారం. ఈ మేరకు కొన్ని చెరువులను సీఎస్ఆర్ పథకం కింద.. మరికొన్నింటిని హెచ్ఎండీఏ సొంత నిధులతో పర్యాటక ప్రదేశాలుగా చేయనున్నారు. ఆక్రమణలు తొలగించడమే కాకుండా సుందరీకరణ చేస్తే ప్రయోజనాలు ఉంటాయని అధికారులు యోచిస్తున్నారు. చెరువుల సుందరీకరణకు సంబంధించిన జాబితాను ఇప్పటికే రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్‌కు అందించారు

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్:



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. అర్హులందరికీ ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. ఈ మేరకు లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను సచివాలయంలో పరిశీలించారు. యాప్‌లో చేయాల్సిన మార్పులకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేసి తరువాతి వారంలో యాప్‌ను అధికారులు అందుబాటులోకి తీసుకురానున్నారు.

## అంతరిక్ష రంగంలో ఇకపై తగ్గేదేలే..



నమస్తే హైదరాబాద్ : అంతరిక్ష రంగంలో భారత విజయ పతాకను ఎగురవేస్తోంది.. ఇప్పటిదాకా భారత్ చేపట్టిన అంతరిక్ష ప్రయోగాలు దాదాపు అన్నీ సక్సెస్ అయ్యాయి. అక్కడ.. ఇక్కడ అని.. ఎక్కడైనా భారత జెండా రెపరెపలాడాల్సిందే.. అనేలా ఇండియా మార్క్ చూపిస్తూ అగ్రదేశాల సరసన నిలుస్తోంది.. అంతరిక్ష రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్న భారత్ మరెన్నో ప్రయోగాలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. దేశంలో స్పేస్ స్టార్టప్‌లకు మద్దతుగా భారత ప్రభుత్వం 119 మిలియన్ (రూ. 1,000 కోట్లు) డాలర్ల వెంచర్ క్యాపిటల్ (%ఎజ%) నిధిని ఆమోదించింది. జూలైలో తొలుత వీసీ (మూలధనం) ఫండ్ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం గురువారం (అక్టోబర్ 24) ఆమోదం తెలిపింది. విసి ఫండ్‌ను స్పేస్ రెగ్యులేటర్ %-% ప్రమోటర్ ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఇన్-స్పేస్) నిర్వహిస్తుందని మోదీ క్యాబినెట్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.ప్రపంచంలోని మొదటి ఐదు అంతరిక్షయాన దేశాలలో భారతదేశం ఒకటి.. కానీ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో కేవలం 2 శాతం వాటాను కలిగి ఉంది. నరేంద్రమోదీ ప్రభుత్వం దానిని మార్చేందుకు

2లో

# అంతరిక్ష రంగంలో ఇకపై తగ్గేదేలే..

సిద్ధమవుతోంది.. దానికి ఉదహారణ అంతరిక్షరంగానికి భారీగా నిధులు కేటాయించడం.. 2019-20 నుంచి ప్రభుత్వం మరిన్ని ప్రైవేట్ కార్యకలాపాల కోసం తలుపులు తెరవడం, పెట్టుబడుల నిబంధనలను సరళీకరించడం.. అంతరిక్ష విధానం-నియమాలు మార్గదర్శకాలతో ముందుకు రావడంతో భారత అంతరిక్ష పరిశ్రమ వృద్ధి వేగం పుంజుకుంది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ %శ% (ట్విట్టర్) లో ఒక కీలక పోస్ట్ చేశారు. ఈ ఫండ్ "యువతపై అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది" అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొననారు. "ఇది అనేక వినూత్న ఆలోచనలకు అవకాశాలను ఇస్తుంది %-% మన అంతరిక్ష కార్యక్రమానికి ఊపందుకుంటుంది" అని మోదీ ఆశాభావం వ్యక్తంచేశారు.

# మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ సమక్షంలో టీయూడబ్ల్యూజే లో చేరిన సీనియర్ జర్నలిస్టులు



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ సమక్షంలో శేరిలింగంపల్లి కి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టు టియుడబ్ల్యూజేలో చేరారు. టిఎస్ యుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్ లు మరికొందరు జర్నలిస్టులతో కలిసి టియుడబ్ల్యూజేలో చేరారు. నూతనంగా యూనియన్ లో చేరిన వారిని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ లు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని అల్లం నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, జర్నలిస్టులు శశిధర్ శాస్త్రి, మహేష్ కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం : పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ హామీ

## జర్నలిస్టు ఇళ్ల నిర్మాణం కోసం మరో 1 ఎకరా స్థలం మంజూరీ కోసం ప్రయత్నం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీని కలిసిన జర్నలిస్టులు



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) తెలంగాణ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని శనివారం శేరిలింగంపల్లి మండల



జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (%ఖఔజీ%) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, ఈ స్థలం పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో మరో 1ఎకరా స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంజూరీ చేసే విధంగా ఎమ్మెల్యే గాంధీ చొరవ తీసుకోవాలని కోరారు. %ఖఔజీ% రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్ఠల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో సమావేశమై ఇళ్ల నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లిలో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో 1 ఎకరం భూమిని ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా గతంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో ఉన్న మరో 1 ఎకరా స్థలాన్ని మంజూరు చేయించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ లో కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని తెలిపారు. చందానగర్ సర్వే నెంబర్ 152లో 1 ఎకరా స్థలం మంజూరు కోసం తాను గతంలో హామీ ఇచ్చానని, సదరు స్థలం జర్నలిస్టుల హౌసింగ్ కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. శేరిలింగంపల్లి మండల జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు తాను జర్నలిస్టులకు అండగా ఉంటానని, సమిష్టి కృషితో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుందామని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జర్నలిస్టు నాయకులు జగన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్, వినయ్ కుమార్, బేగ్, కిషోర్ లతో పాటు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, మండల పరిధిలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కాజీపేట మున్సిపల్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ కి వినతి పత్రం

కాజీపేట అక్టోబర్ 26 నమస్తే హైదరాబాద్ ప్రజా పాలన దరఖాస్తు గురించి ఇంతవరకు కాలేదు రెండు సార్లు వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోలేదు మున్సిపాలిటీ ఆఫీస్ చుట్టూ ప్రజలు తిరిగినా కూడా పట్టించుకోవడం లేదు కరెంటు లేదు గ్యాస్ సబ్సిడీ లేదు 6 గ్యారంటీల ఊసే లేదు ఈరోజు భారతీయ జనతా పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిర్ర నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన తెలుపడం జరిగింది దీంతోపాటు కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది దశలవారీగా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చాంద్ పాషా 62వ డివిజన్ అధ్యక్షుడు భగవాన్దాసు ఉపాధ్యాయ గొర్రె రాజు ఈసంపల్లి కరుణాకర్ రౌతు ప్రవీణ్ కుమార్ పవన్దీప్ సర్వర్యా గొర్రె రాజు శ్రీనివాస్



తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# చలో మానాయి కుంట సభ ను విజయవంతం చేయాలి.. ఎల్మకంటి సోమయ్య



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 26) మూసీ నది ప్రక్షాళన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ నిర్వహించే చలో మా నాయకుంట బహిరంగ సభను విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యలమకంటి సోమయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని అడ్డగూడూరు మండలం మానాయి కుంట గ్రామంలో నిర్వహించే బహిరంగ రైతుల ఆత్మీయ సమ్మేళన సభకు మూసీ నది పరివాహక ప్రాంత రైతులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. మూసీ నది ప్రక్షాళన చేసి మూసీ నది పరివాహక ప్రాంత రైతాంగాన్ని కాపాడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని ఆయన అన్నారు.

# సాయిబాబా సంస్మరణ సభను విజయవంతం చేయండి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 26: ఈనెల 27న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే సాయిబాబా సంస్మరణ సభను విజయవంతం చేయాలని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్.భద్రయ్య,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హుస్సేన్ పిలుపునిచ్చారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజా సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతోన్మాద ఫాసిస్ట్ శక్తులు రాజ్యాధికారం చేపట్టిన తర్వాత పౌర ప్రజాస్వామ్య హక్కులు అణచివేతకు గురవుతున్నాయని, రోజురోజుకీ ఫాసిజం పెరిగిపోతున్నదని అన్నారు. సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు, పీడత ప్రజలకు తీరని లోటు అన్నారు. పాలకులు రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాలరాస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమకారులను నల్ల చట్టాల పేరుతో హింసకు గురి చేస్తున్నారు అన్నారు.ఈ క్రమంలోనే సాయిబాబా పై నిరాధారణమైన కేసులు పెట్టి పది సంవత్సరాలు అండా జైలులో నిర్బంధిస్తే చివరికి నిర్దోషిగా విడుదలయ్యాడు అన్నారు. జైల్లోనే తన ఆరోగ్యం అంత క్షీణించుకోగా చివరి క్షణంలో విడుదలైన 7 నెలల తర్వాత మరణించాడు అన్నారు. ఇది ముమ్మాటికీ రాజ్యం చేసిన హత్య సాయిబాబా జీవితమంతా పీడిత ప్రజల కోసం,ఆదివాసుల కోసం పోరాటం చేశాడు అన్నారు. 1996లో వరంగల్ డిక్లరేషన్ పేరుతో వరంగల్లో జరిగిన సభకు నాయకత్వం వహించాడు అన్నారు. సాయిబాబా స్ఫూర్తితో పౌర ప్రజాస్వామ్య హక్కులను కాపాడడం కోసం మనమందరము ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే రేపు జరిగే సాయిబాబా సంస్మరణ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సియుసి కో కన్వీనర్ షేక్ అబ్దుల్ కరీం,సిపియుఎస్ఐ ఆర్ఎం తెలంగాణరాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చామకూరి నరసయ్య, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, జిల్లా నాయకులు రాహుల్ రావు,దళిత బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నార బోయిన వెంకట్ యాదవ్, తెలంగాణ రైతాంగ సమితి నల్లడ మాధవరెడ్డి, అభినవ చారిటబుల్ ట్రస్ట్ సురేష్,మొదటి అడుగు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసిన మత్స్య కార్మిక సంఘం



గుండాల (నమస్తే హైదరాబాద్ ):గుండాల మండలంలోని బ్రాహ్మణ పెల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ మత్స్య కార్మికుడు పూల రాగయ్య వారి భార్య లక్ష్మి గతవారం క్రితం అనారోగ్యంతో మృతి చెందింది శనివారం విషయం తెలుసుకున్న మండల మత్స్య కార్మికుల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు నాగారపు రమేష్ , మత్స్య కార్మిక సంఘం మండల కార్యదర్శి పోతార బోయిన సత్యనారాయణ, గడుగు నరసింహ, మత్స్య కార్మిక సొసైటీ అధ్యక్షుడు యాట రాజు, మంద సోమయ్య, దొంతి రాము, బండారి కుమార్, మత్స్య కార్మిక సంఘం నాయకులు, తదితరులు, పాల్గొన్నారు

# సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్ ఉచిత సేవలు అభినందనీయం



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ఉడుగు సత్యనారాయణ గౌడ్ గత వారం రోజుల క్రితం కల్లుగీత వృత్తిలో భాగంగా. తాటి చెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా సాయంత్రం 6 గంటలకు ప్రమాదవశాత్తు జారిపడి వెన్నుముకకు తీవ్రమైన గాయాలు తగిలినాయి. అలాగే ఛాతిలో కూడా గాయాలు అయినవి. వారిని కల్లుగీత కార్మిక సంఘం జనగాం జిల్లా కమిటీ సుప్రజ హాస్పిటల్ హైదరాబాద్ నాగోల్ లో చేర్పించడం జరిగింది. శనివారం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి సుప్రజ హాస్పిటల్ ఎండి శివ విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. సుమారు 6 లక్షల రూపాయలు విలువ చేసే వెన్నుముక ఆపరేషన్ వైద్యాన్ని సుప్రజ ఆస్పటల్ యజమాన్యం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే గత రెండు సంవత్సరాల క్రితం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలో శిఖ విజయ్ కుమార్ గౌడ్ ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటివరకు 60 మందికి పైగా గీత కార్మికులకు తాటి చెట్టు పై పడిన సందర్భంలో శస్త్ర చికిత్సలు రెండు కోట్ల రూపాయలు విలువ వైద్యం అందించినట్లు తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైన గీత కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తున్నానని తెలిపారు. వారి అంకితభావంతో కూడిన సేవా గుణాన్ని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి కొనియాడారు. వారి వెంట హాస్పిటల్ డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా పదవి భాధ్యతలు స్వీకరించిన చెవిటి వెంకన్న యాదవ్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 26: హైద్రాబాద్ లోని బూర్గుల రామకృష్ణ భవన్ లో తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సమక్షంలో శనివారం తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా పదవి భాధ్యతలు స్వీకరించిన చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రైతుల సమస్యలు పరిష్కరించుటకు కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి నల్ల మాస ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామలి కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే మందుల సామేలు కు కృతజ్ఞతలు తెలిపారు

# ఎమ్మెల్యే కృష్ణారావు వ్యాఖ్యలను ఖండించిన బండి రమేష్



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలి కొదిలేసింది అన్న ఎమ్మెల్యే కృష్ణారావు వ్యాఖ్యలను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్,శనివారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గతంలో 10 సంవత్సరాలు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో 95 శాతం పనులు పూర్తి చేశామని ఎన్నికల సందర్భంగా పేర్కొన్న కృష్ణారావు మళ్లీ నేడు పెండింగ్ పనుల పూర్తికి కృషి చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల ముందు చెప్పినట్టు 95 శాతం పనులు పూర్తి చేస్తే ఇంకా చేయటానికి ఏమీ మిగిలి ఉండవని అయినా పదేపదే కృష్ణారావు నేను అభివృద్ధి చేస్తున్నాను నేను అభివృద్ధి చేస్తున్నాను అంటూ గొప్పలు చెప్పుకోవడాన్ని బండి రమేష్ ఎద్దేవా చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి 10 ఏళ్లలో చేయని పనులను, సగం చేసి వదిలేసిన పనులను రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని బండి రమేష్ పేర్కొన్నారు. తన అసమర్ధ నిర్వాకాన్ని ఎమ్మెల్యే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పై వేయాలని చూస్తున్నట్లు ఉందన్నారు. నియోజకవర్గంలో చేయాల్సిన పనులన్నీ పూర్తయ్యాయి అని చెప్పే ఎమ్మెల్యే ఇంకా చేయాల్సినవి ఏమున్నాయో ప్రజలకు తెలియచెప్పాలన్నారు. గత రెండుసార్లుగా చేయని అభివృద్ధి ఈ తొమ్మిది నెలల్లో ఎమ్మెల్యేగా ఏం చేశారో చెప్పాలని బండి రమేష్ ప్రశ్నించారు

# వెంపటి ఎంపిపిఎస్ పాఠశాలలో ఘనంగా రెడ్ కలర్ డే వేడుకలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 26: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటి లో రెడ్ కలర్ డే సెలబ్రేషన్ నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు ఎరుపు రంగు సంబంధించిన వస్తువులను.. గుర్తించడం రెడ్ కలర్ డే-రైమ్స్ ను అభినయం చేయిస్తూ పాడించడం, రెడ్ కలర్ యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతినెల నాలుగవ శనివారం.... నో బ్యాగ్ డే నిర్వహిస్తామని సందర్భంగా నో బ్యాగ్ డే సందర్భంగా.. కలర్ డే, క్విజ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇట్టి కార్యక్రమాలలో విద్యార్థులు.. చాలా ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొంటారని.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా హాజరవుతారని, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయనిఅన్నారు..క్విజ్ లో గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, బండారు భవాని, గట్టు మాధవి, జీడి అనిల్ కుమార్, మిట్ట గడుపుల విక్రం, నిమ్మరబోయిన నవీన, గుండ్ల ఆంజనేయులు, శీలోజ రమాదేవి, అబ్బ గాని మంజుల పాల్గొన్నారు

# మూసి ప్రక్షాళన పై ప్రతిపక్షాలది అనవసర రాద్ధాంతం

- పేదలకు న్యాయం జరుగుతుంటే ఓర్వలేక పోతున్నరు
- నేడు జరిగే మూసి ప్రక్షాళన మానాయికుంట సమావేశాన్ని విజయవంతం చేయండి
- కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న
- ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 26: మూసి ప్రక్షాళన పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మూసి లోని పేదలకు, మూసి పరివాహక ప్రాంత రైతులకు న్యాయం జరుగుతుంటే చూస్తూ ఓర్వలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్ మండిపడ్డారు. శనివారం తుంగతుర్తిమండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... నేడు మానాయికుంట మూసి బ్రిడ్జిపై తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సమావేశానికి మండల పరిధిలో ఉన్నటువంటి మండల నాయకులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్, బిజెపి ల వైఖరిని ఖండించే విధంగా విజయవంతం చేయాలని కోరారు.గత బిఆర్ఎస్ సర్కారు హయాంలో ఏరోజు అక్కడి పేదల భద్రత గురించి గానీ, మూసి ప్రాంత రైతాంగం గురించి గానీ ఆలోచించలేదని అన్నారు.మూసి కలుషిత నీరుతో పంటలు పండక పోవడంతో నష్టపోతున్న రైతుల కష్టాలు తెలుసు కాబట్టి స్వతహాగా రైతు అయిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఈ ప్రాంత రైతులను మూసి మహమ్మారి నుండి కాపాడే బాధ్యతను తీసుకొని నిర్వహిస్తున్న మూసి పునర్జీవ సమావేశానికి మద్దతు తెలుపాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టగడుపుల అనుక్,కలకోట్ల మల్లేష్, దాసరి శ్రీను,మాచర్ల అనిల్ క్యాస్ట్రో, మిరియాల నాగన్న, బొంకూరి నాగయ్య, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పల్లవి మోడల్ హై స్కూల్‌లో కబడ్డీ టోర్నమెంట్ : పయిల్వాన్ క్లబ్ ఫౌండర్ నక్క నాగరాజు



కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్): కూకట్ పల్లిలోని పల్లవి మోడల్ హై స్కూల్‌లో టీ.పి.యు.ఎస్ పి.ఈ.టీ తెలంగాణ ఉపాధ్యక్షుడు మరియు పయిల్వాన్ క్లబ్ ఫౌండర్ నక్క నాగరాజు ఆద్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 2, 3 తేదీలలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్ధిని, విద్యార్దులు తమ ప్రతిభను కనబరుచుకోవడానికి ఈ పోటీలు మంచి అవకాశం అని, యువతలో క్రీడల పట్ల ఆసక్తి మరియు సామాజిక సమర్థతను పెంపొందించాలని, విద్యార్దులు మానసికంగానే కాకుండా శారీరకంగా దృఢంగా ఉండాలనే ఆలోచనతో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలియచేశారు. 25 సంవత్సరాలలోపు గల యువత అందరూ పల్గొనవచ్చని, ఈ పోటీలో పాల్గొనడానికి ఆసక్తిగల యువత నవంబర్ 1వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. గెలుపొందిన విద్యార్థులకు ఆకర్షితమైన బహుమతులు అందజేస్తారని తెలియచేశారు.

# మూసీ నది పునరుజ్జీవన ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్న మేయర్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మూసీ నది పునరుజ్జీవన ప్రజా చైతన్య యాత్ర పిలుపుమేరకు మేడ్చల్ నియోజకవర్గ టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్ ఆదేశాలతో పీర్జాదిగూడ మున్సిపల్ మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు పెద్ద ఎత్తున పిలాయిపల్లి తరలి వెళ్లడం జరిగింది. టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్ గారు,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో ఘట్కేసర్ మండల హయత్ నగర్ మండల్ కి సంబంధించి వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులకు మహిళ రైతులకు సంఘీభావం తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, కార్పొరేషన్లు,మునిసిపాలిటీలు అధ్యక్ష కార్యదర్శులు,మేయర్లు, డిప్యూటీ మేయర్లు,మున్సిపల్ చైర్మన్లు,వైస్ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్




నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): శ్రీ కీర్తి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వైద్య శిబిరాన్ని సందర్శించి, స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి.పి, షుగర్ వంటి అన్ని జనరల్ పరీక్షలు ఉచితంగా నిరవహిస్తు, ఉచితంగా మందులు కూడా అందిస్తున్న కీర్తి హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య నిపుణులు అందిస్తున్న సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పాండుగౌడ్, శివరాజ్ గౌడ్, సిహెచ్ భాస్కర్, ప్రభాకర్, సదానంద్ గౌడ్, మల్లేష్, మహేష్, రమాదేవి, కుమార్, మదురెడ్డి, అజయ్, శ్రీను, కాలనీ వాసులు, వైద్య సిబ్బంది సురేందర్ రెడ్డి, రమేష్, నిహారిక, అనిల్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# నువ్వొస్తానంటే నేనొద్దంటానా' మూవీ పనిమనిషి గుర్తుందా?



సిద్ధార్థ్, త్రిష జంటగా నటించిన ఎవర్ గ్రీన్ క్లాసిక్ లవ్ స్టోరీ నువ్వొస్తానంటే నేనొద్దంటానా. కొరియాగ్రాఫర్ ప్రభుదేవా తెరకెక్కించిన ఈ ప్రేమకథా చిత్రం 2005 లో రిలీజై బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సుమంత్ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మించిన సినిమాలో చాలా మంది స్టార్స్ నటించారు. ముఖ్యంగా హీరోయిన్ త్రిష అన్న పాత్రలో దివంగత శ్రీహరి అందరితో కన్నీళ్లు పెట్టించారు. అలాగే సునీల్, జయ ప్రకాశ్ రెడ్డి, అర్చన, తనికెళ్ళ భరణి, ప్రకాష్ రాజ్, పరుచూరి గోపాలకృష్ణ, సునీల్, తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమాలో మరో హైలెట్ క్యారెక్టర్ ఉంది. అదే.. త్రిష ఇంట్లో పని చేసే అమ్మాయి. 'జాగ్రత్త' అనే మాట వింటే చాలు.. చేతిలోని వస్తువులు గబుక్కున కింద పడేసే అమ్మాయి పాత్రలో కడుపుబ్బా నవ్వించింది. తన క్యూట్ ఎక్స్ ప్రెషన్స్, యాక్టింగ్ తో అందరి దృష్టిని ఆకర్షించిన ఆ అమ్మాయి పేరు సంతోషి శ్రీకర్. కోలీవుడ్ కు చెందిన ప్రముఖ టీవీ నటి పూర్ణిమ కూతురే ఈ అమ్మాయి. అలాగే ప్రముఖ సీనియర్ నటుడు ప్రసాద్ బాబుకు స్వయానా కోడలు. నువ్వొస్తానంటే నేనొద్దంటానా సినిమాకన్నా ముందు సంతోషి ఒక సినిమాలో హీరోయిన్ గా నటించింది. అదే జై. నవదీప్ హీరోగా వచ్చిన ఈ సినిమాలో ఫరా అనే ముస్లిం అమ్మాయి పాత్రలో యువత హృదయాలను కొల్లగొట్టిందీ అందాల తార. ఆ తర్వాత నువ్వొస్తానంటే నేనొద్దంటానా సినిమాలో సహాయ నటిగా నటించింది. ఈ సినిమాలో ఆమె నటనకు గానూ బెస్ట్ ఫీమేల్ కమెడియన్ కింద నంది అవార్డు కూడా వచ్చింది. నువ్వొస్తానంటే నేనొద్దంటానా తర్వాత ఒక్కడే, బంగారం, ఢీ చిత్రాల్లో కూడా నటించింది సంతోషి శ్రీకర్. అయితే ఎక్కువగా క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలే వచ్చాయి. ఇక పెళ్లి తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమైందీ ముద్దుగుమ్మ. అయితే ఖాళీగా ఉండకుండా బోటిక్ అండ్ బ్యూటీ లాంగ్ పేరుతో బిజినెస్ రన్ చేస్తోంది. చెన్నై, రాజమండ్రి, హైదరాబాద్ తదితర నగరాల్లో సంతోషి శ్రీకర్ బొటిక్స్ ఉన్నాయి. అంతేకాదు మేకప్ క్లాసెస్, శారీ డ్రాపింగ్ తదితర ఫ్యాషన్ డిజైనింగ్ అంశాలకు సంబంధించి శిక్షణ కూడా ఇస్తోంది సంతోషి. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నుకు సంబంధించిన అన్ని విషయాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తోందీ అందాల తార. వీటిని చూసిన నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. గతంలో కంటే కాస్త బొద్దుగా కనిపించినా అందం విషయంలో మాత్రం సంతోషి కిర్రాక్ పెట్టిస్తోందంటూ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# టీతో పాటు రస్క్ తింటున్నారా?



వేడి టీతో రస్కలను ఆస్వాదించడం మనలో సాధారణ అలవాటు. రోజూ ఉదయం టీతో పాటు రస్కలు, బిస్కెట్లు తినడానికి చాలా మంది ఇష్టపడతారు. అదే చిరుతిండిని సాయంత్రం అనుకరిస్తారు. చాలామంది దీనిని ఆరోగ్యకరమైన చిరుతిండిగా భావిస్తారు. అయితే రస్కలు మన ఆరోగ్యానికి నిజంగా ప్రయోజనకరమా? రోజూ తింటే ఏమవుతుంది? నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రస్కలలో ఆరోగ్యానికి హాని కలిగించే అనేక రకాల అంశాలు ఉన్నాయి. సరళంగా చెప్పాలంటే, ఇది శరీరంలోకి నెమ్మదిగా ప్రవేశించే విషం లాంటిదట. మీ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ అంశంపై పోషకాహార నిపుణురాలు రిచా గంగాని తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో వీడియో పోస్ట్ చేశారు. ఇందులో రస్క్ ఆరోగ్యానికి ప్రమాదకరమని చెప్పారు. ఇది పిండి, చక్కెర, చౌక నూనెల మిశ్రమం (పామాయిల్ వంటివి). ఇందులో చాలా ట్రాన్స్ ఫ్యాట్, షుగర్ ఉంటాయి. కనుక ఇది గుండె ఆరోగ్యానికి, శరీర బరువుకు ప్రమాదకరం. ఇది కాకుండా, గ్లూటెన్, అనేక ఇతర ఆహార పదార్థాలు దీనికి జోడించి ఉంటాయి. ఇది ఆరోగ్యానికి హానికరం. దుకాణాల్లో లభించే రస్కలు ఎక్కువగా పాత బ్రెడ్తో తయారు చేస్తారు. ఇది శరీర ఆరోగ్యానికి కూడా మంచిది కాదంటున్నారు. ఈ రస్క్ తయారీలో ఉపయోగించే నూనెలు చాలా చౌకగా ఉండటమే కాకుండా నాణ్యత కూడా తక్కువ. అందుకే ఇవి గుండె జబ్బులకు దారితీస్తాయని చెప్పారు. ఇందులో ట్రాన్స్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి శరీరంలోని జీవక్రియలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ట్రాన్స్ ఫ్యాట్స్ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని మరింత పెంచుతుంది. అంతేకాదు, చక్కెర, మైదా పిండిని ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల బరువు పెరగడంతోపాటు బ్లడ్ షుగర్ లెవల్స్ కూడా ఒకేసారి పెరుగుతాయి. అలాగే వాటిని పదే పదే వండడం వల్ల వాటి పోషక విలువలు తగ్గుతాయి.

ఆరోగ్యకరమైన ఆప్షన్లు ఏమిటి?

టీతో రస్కను తీసుకోకుండా, మీరు ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంచుకోవచ్చు. కాల్చిన మఖానా, వేయించిన పప్పు లేదా వేరుశెనగలను టీతో తినవచ్చు. ఇవి పౌష్టికాహారం మాత్రమే కాకుండా బరువు నియంత్రణలో కూడా సహాయపడతాయి. ఈ స్నాక్స్ మీ శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. అవి మీకు శక్తిని అందిస్తాయి. మీరు దీన్ని రస్కల నుండి పొందలేరు. అందుకే వీలైనంత వరకు రస్క్ వంటి ఆహారాలకు దూరంగా ఉండి నిపుణుల సలహాతో మంచి ఆహార పదార్థాలను తీసుకోవాలి.

# వెండి, బంగారాల్లో మీ చాయిస్ ఏంటి?



ధనత్రయోదశి సందర్భంగా బంగారం, వెండిలో దేనిని కొనుగోలు చేయాలనే విషయంలో కొంత సందేహం తలెత్తుతుంది. ఈ విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవడం అవసరం. ఈ రెండు లోహాలు వేటికవే ప్రత్యేకమైనవి. ముఖ్యంగా దీపావళి పండుగకు ముందు బంగారం కొనుగోలు చేసి లక్ష్మీ పూజ చేసుకోవడం ఎన్నో ఏళ్ల ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. బంగారానికి స్థిరత్వం ఎక్కువ, అలాగే సాంస్కృతిక నేపథ్యం కూడా ఉంది. తర్వాత స్థానంలో వెండికి డిమాండ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో బంగారం, వెండి కొనుగోలు విషయంలో ఏది బెస్ట్? అనేది ఓ సారి తెలుసుకుందాం. భారతీయులందరూ ఎంతో ఇష్టపడే లోహం బంగారం. పూర్వకాలం నుంచి దీనికి ఎంతో ప్రాధాన్యం ఉంది. బంగారం కలిగి ఉండటాన్ని స్టేటస్ కు చిహ్నంలా భావిస్తారు. ముఖ్యంగా పండుగల, శుభకార్యాలు, ఇతర ముఖ్య మైన రోజుల్లో బంగారు ఆభరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఒక రకంగా చెప్పాలంటే బంగారం లేకుండా పండగలు, శుభకార్యాలు జరగవు.

బంగారం విలువ ఎప్పుడూ పెరుగుతూనే ఉంటుంది. దీనిలో పెట్టుబడి పెట్టడం అత్యంత సురక్షిత మార్గం. ముఖ్యంగా మహిళలు తమ పొదుపును బంగారంపై ఇన్వెస్ట్ చేస్తారు. దీర్ఘకాలంలో మంచి రాబడిని అందిస్తుంది. ప్రస్తుతం ప్రపంచంలో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో బంగారంపై పెట్టుబడులను అత్యంత మేలైన విధానంగా ప్రజలు భావిస్తున్నారు.

బంగారంపై పెట్టుబడులు పెట్టడం చాలా సులభం. దుకాణాల్లో ఆభరణాలు, నాణేలుగా కొనుగోలు చేయవచ్చు. లేకపోతే ఈటీఎఫ్ (మ్యూచువల్ ఫండ్స్)లలో ఇన్వెస్ట్ చేయవచ్చు. ఆన్ లైన్ విధానంలో కొనుగోలు జరపవచ్చు.

ఆర్థిక మాంద్యం సమయంలోనూ బంగారం ధరలకు ఇబ్బంది ఉండదు. అత్యవసర సమయంలో బంగారు ఆభరణాలను బ్యాంకులో తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే అవకాశం ఉంటుంది.

బంగారు ఆభరణాలకు ఎంతో విలువ ఉంటుంది. వీటిని ధరించడం వల్ల అందం పెరుగుతుందని భావిస్తారు. అలాగే వీటి వినియోగం కూడా మన సంప్రదాయంలో చాలా ముఖ్యం.

వెండి బంగారం తర్వాత ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేసే లోహం వెండి. దీని ధర బంగారంతో పోల్చితే తక్కువగా ఉంటుంది. కాబట్టి తక్కువ పెట్టుబడితో ఎక్కువ వెండిని కొనుగోలు చేసుకోవచ్చు.

వెండిపై ధర పెరుగుదల బంగారంతో పోల్చితే తక్కువగానే ఉంటుంది. వేల సంవత్సరాలుగా ఈ విషయంలో బంగారం ఆదిపత్యం. అయితే బుల్ మార్కెట్లలో వెండి చాలా వేగంగా పెరుగుతోంది.

వెండితో తయారు చేసిన ఆభరణాలను అలంకరణ కోసం ఉపయోగిస్తారు. దీని మెరిసే రూపం ఎంతో ఆకట్టుకుంటుంది. మంచి నాణ్యమైన, అందమైన డిజైన్లలో వెండి ఆభరణాలు ఆకట్టుకుంటున్నాయి.

కొన్ని పండుగల సమయంలో వెండిని తప్పనిసరిగా ధరిస్తారు. ఈ ఆచారం సంప్రదాయంగా వస్తోంది. బంగారం మాదిరిగానే ధన్‌తేరాస్‌లో వెండిని కొనుగోలు చేయడం వల్ల జీవితం చక్కగా సాగుతుందని నమ్మకం.

ఏది మంచిదంటే..?

సాధారణంగా బంగారం కొనుగోలుకే ప్రజలందరూ మొదటి ప్రాధాన్యం ఇస్తారు. ఎందుకంటే అత్యంత సురక్షిత పెట్టుబడి మార్గాలలో బంగారం ముందు వరుసలో ఉంటుంది. అయినప్పటికి వెండిని కొనుగోలు చేయడం కూడా మంచిదే.

# డబ్ల్యూటీసీలో టీమిండియా టాప్..



సొంతగడ్డపై వరుస టెస్ట్ సిరీస్ విజయాలతో దూసుకుపోతున్న టీమ్ఇండియాకు న్యూజిలాండ్ షాక్ ఇచ్చింది. స్వదేశంలో వరుసగా 18 టెస్టు సిరీస్‌లు సాధించిన భారత జట్టుకు 12 ఏళ్ల తర్వాత ఓటమి ఎదురైంది. స్వదేశంలో బలమైన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాలను ఓడించిన భారత్‌ను న్యూజిలాండ్ ఇప్పట్లో కోలుకోలేని విధంగా దెబ్బ కొట్టింది. బెంగళూరు టెస్టులో 46కే ఆలౌట్ అయిన టీమిండియా.. ఈసారి టర్నింగ్ పిచ్ మీద 156 పరుగులకే కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్‌లోనైనా పోరాడి సిరీస్ సమం చేస్తుందనుకుంటే.. 245 పరుగులకే చాప చుట్టేసింది.సిరీస్‌లో నిలవాలంటే పోరాడాల్సిన చోట భారత బ్యాటర్లు మళ్లీ అదే తడబాటును కొనసాగించారు. మిచెల్ సాంట్నర్‌ను ఎదుర్కోలేక వరుసగా డగౌట్ చేరారు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ హాఫ్ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, పంత్, సర్ఫరాజ్ ఖాన్ తీవ్రంగా నిరాశపరిచారు. దీంతో న్యూజిలాండ్ 113 పరుగుల తేడాతో విజయం సాధించింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి స్పిన్నర్ మిచెల్ శాంట్నర్ 13 వికెట్లు పడగొట్టగా.. మరో ఇద్దరు స్పిన్నర్లు ఫిలిప్స్ 3, అజాజ్ పటేల్ 2 వికెట్లు పడగొట్టారు. ఇటీవల బంగ్లాదేశ్ స్పిన్నర్లపై చెలరేగిన భారత బ్యాటర్లు మిచెల్ శాంట్నర్ బౌలింగ్‌లో ఇబ్బంది పడ్డారు. కివీస్‌తో సిరీస్‌ను చేజార్చుకోవడంతో భారత్‌కు ఇక ప్రతి మ్యాచ్ కీలకం కానుంది. ఈ డబ్ల్యూటీసీలో టీమ్ఇండియా ఇంకా ఆరు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో ఒకటి న్యూజిలాండ్‌తో కాగా.. మిగిలిన ఐదు మ్యాచ్‌ల్లో ఆసీస్‌తో తలపడాల్సి ఉంది. ఈ ఆరు మ్యాచ్‌ల్లో నాలుగు గెలిస్తేనే టీమ్ఇండియా డబ్ల్యూటీసీ ఫైనల్ చేరే అవకాశం ఉంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..